# ఇదేనా స్త్రీ జీవితం

పి. సులోచన, New Delhi

సరస కారు షెడ్డులో పెట్టి ఫ్రిజ్‌లో జ్యూస్ త్రాగుతూ సోఫాలో కూర్చుంది.....

తన చేతిలో ఉత్తరం ఆతురతతో చదవడం మొదలు పెట్టింది......

తను అమితంగా ప్రేమించిన రవి దగ్గరనుండి వచ్చింది ఆ ఉత్తరం.....

ప్రతిరోజు ఒక లెటర్ వచ్చేది రవి దగ్గర నుండి. కాని ఈసారి ఎందుకో పది రోజులయిపోయింది. ఏమంత పని ఉంది అనుకుంది సరస. రవి చదువు అయిపోయి తన దగ్గరకు ఎప్పుడు వస్తాడో అని ఆశతో ఎదురు చూస్తూంది. అతని చుట్టూ ఎన్నో ఆశల వలయాలు చుట్టుకుంది హృదయంలో.

* * * * * * * * * * * * * *

ఒక రోజు ఫోనులో రవి 'సరసా!...నీ ప్రేమ ఘాఢమయినది! ఐ లవ్ యూ వెరీమచ్! ఎప్పుడు నీ దగ్గరకు వస్తానా అని ఎదురు చూస్తున్నా! క్షణం ఒక యుగంలా ఉందనుకో నాకు! నీ త్యాగం ఎన్నటికీ మరువలేను. నేను ఈ దేశం వచ్చాను అంటే నీ సహాయం, నీ ప్రేమ వలనే కదా!' అన్నాడు.

'ఆ! సరేలే! నీ పొగడ్తలు చాలు! నీవు ఎప్పుడు వస్తావు. నేను ఇంకా ఎన్నాళ్ళు ఇలా ఉండాలి రవీ! ఇలా నీకోసం బాధ పడుతూ నీ కోసం! నీ ప్రేమకోసం! నా వాళ్ళనందరిని వదులుకున్నా! ఇక్కడ మా అన్నదమ్ములు కూడా మాట్లాడరు. ఇక ఇండియానుండి ఆయితే సరే సరి!' అంది సరస దుఃఖ పడుతూ.

* * * * * * * * * * * * * *

సరస బి.కాం. చదివే రోజులు రవితో స్నేహం అయింది. స్నేహం ప్రేమగా మారింది. ఇద్దరూ కాలేజీ ఎదురుగా పార్కులో కలుసుకుంటూ వుండేవారు. పెళ్ళి చేసుకుందామని నిశ్చయానికి వచ్చారు. ఇద్దరి కులాలు వేరు. అతనికి ఉద్యోగం లేదు. తల్లితండ్రులు వొప్పుకోరు. ఏం చెయ్యాలా అన్న ఆలోచనలతో ప్రతిరోజూ ఒక ప్లాను వేసుకొనేవారు.

'నీకేదైనా ఉద్యోగం దొరకనీ! సరసా! పెళ్ళి చేసుకొని దూరంగా వెళ్ళిపోదాము' అని బ్రతిమమాలేవాడు.

* * * * * * * * * * * * * *

సరస అన్నదమ్ములు అమెరికాలో పది సంవత్సరాలుగా ఉంటున్నారు. చెల్లెల్ని పై చదువులకు అక్కడకు రమ్మంటారు. సరసకు చదవాలని ఉన్నా రవిని వదలి వెళ్ళడం ఎలా అని బాధ పడుతుంది.

'నువ్వు ముందు వెళ్ళి చదువుకో నేనూ వస్తాను' అంటాడు రవి.

* * * * * * * * * * * * * * *

సరస అమెరికా వెళ్ళి చదువు పూర్తి చేసి ఉద్యోగంలో చేరుతుంది. రవి, సరసలు ప్రేమ లేఖలతోనే జీవిస్తారు. తల్లితండ్రులను చూడాలని ఇండియా వస్తుంది. పెళ్ళి చేసి పంపుదామని ఎన్నో సంబంధాలు చూసి–వుంచారు. అమెరికానుండి అమ్మాయి వస్తుందంటే అందంగా ఉన్న సరస ఫొటో చూసి చాలామంది చేసుకుంటామని వచ్చారు.

సరస వస్తూనే రవి కోసమని వెళ్తే అతను లేడు. ఇల్లు తాళంవేసి ఉంది. 'ఎన్నో ఉత్తరాలు వ్రాసాను, ఏమయినట్లు? తనకు తెలీకుండా ఎక్కడకు వెళ్ళివుంటాడు?' అని మనో వ్యాకులంతో ఇల్లుచేరింది.

ఇప్పుడే పెళ్ళి చేసుకోను మిమ్మల్ని చూడ్డానికి వచ్చాను అని తల్లి–తండ్రులతో ఎంత మొరపెట్టుకున్నా వినక తండ్రి మూర్ఖ పట్టుతో సరసను వొప్పించి డాక్టరు శ్రీనివాస్‌తో ఘనంగా పెళ్ళి చేశారు. సరస మనసులో ఆవేదన ఎవ్వరికీ అర్థంకాలేదు. భర్త అమెరికా వచ్చినప్పుడు సంగతి కదా! అప్పుడు చూసుకుందాంలే అని ధైర్యంతో ఉన్నది.

కొత్త పెళ్ళికూతురు సిగ్గుతో మాట్లాడడంలేదని అనుకున్నాడు శ్రీని–వాస్. అమెరికానుండి వచ్చిందికదా ఇలా వుందేమిటి అనుకున్నాడు. స్నేహితులు శ్రీనూని,'శ్రీనూ! ఏంటి నీ మిసెస్ నిజంగా అమెరికానుండే వచ్చిందంటావా? జాగ్రత్త అక్కడ ఎవరినేనా ప్రేమించిందేమో' అని హాస్యం చేశారు.

టైము లేదంటూ వెంటనే అమెరికా వెళ్ళిపోయింది.

* * * * * * * * * * * * * *

డాక్టర్ శ్రీనివాస్‌కు సరస సంగతి అర్థంకాక అమెరికా తొందరగా చేరుకోవాలని ప్రయత్నాలు చేస్తుంటాడు.

రవికి తెలిసింది స్నేహితుల ద్వారా సరసకు పెళ్ళి అయిపోయినట్లు. కొత్తగా బరోడాలో ఉద్యోగంలో చేరిన రవి వెంటనే పూనా వచ్చాడు. ఇంటి దగ్గర సరస వ్రాసిన ఉత్తరాలు తను ఇండియా వస్తున్నాను, త్వరగా కలుసుకోమని వ్రాసినది చూసి చాలా బాధ పడ్డాడు. పెళ్ళి అయిపోయి వెంటనే అమెరికా వెళ్ళిన సరసకు పెద్ద ఉత్తరం వ్రాశాడు.

'ఏది ఏమయినా! ఏం చేస్తావో? నేను అక్కడకు వస్తాను. నీవు ఎప్పటికీ నాదానివే. నీవు లేనిదే జీవించలేను.'అని బాధ వ్యక్త పరుస్తూ. రవి రాసిన లెటర్ చూసి సరస చాలా వ్యాకులం చెందింది. సరస రవి కోసం అని యూనివర్శిటీ, జాబ్ పొజిషన్స్ వివరాలు రవికి పంపింది.

కొన్ని రోజులకు డబ్బు కూడబెట్టుకొని రవి అమెరికా చేరాడు. చదువుకోడానికి ఫిలడెల్ఫియాలో ఉన్నాడు. సరస సియాటిల్‌లో ఉద్యోగం చేస్తూంది. రవి సరసలు ఫోనులో మాట్లాడుకుంటూ వుంటారు.

'రవీ! నీవు నాకోసం, నేను నీకోసం ఏం చెయ్యడానికైనా సిద్ధంగా ఉండాలి. మన ప్రేమ ఫలించే రోజులు వచ్చాయి. ఇద్దరం ఇంత దూరంలో ఉండడం దైవ లీలలు.' అంది సరస.

'సరసా! నేను అవి ఏమి నమ్మను. నీ ప్రేమ పట్టుదల నన్ను ఇక్కడకు వచ్చేలా చేశాయి.' అన్నాడు.

'ఒక్కసారి రావా నా దగ్గరకు రవీ!' అంది సరస

'ఎలా ఎంత ఖర్చో తెలుసా! నా దగ్గర ఉన్నదేదో ఇక్కడకు రావడానికి సరి పోయింది. ఇక్కడ ఉండడానికి కూడా గతిలేదు. ఆ! అన్నట్లు మరిచా! మా నాన్నగారి కజిన్ సిస్టరు కూతురు కుముద ఇక్కడ ఉంది. ఆవిడ దగ్గర నేను పేయింగ్ గెస్ట్‌గా ఉన్నాను.' అన్నాడు రవి.

* * * * * * * * * * * * * *

డాక్టరు శ్రీనివాస్ ఎన్ని ఉత్తరాలు వ్రాసినా సరస జవాబు ఇవ్వలేదు. సరస ఎందుకు ఇలా ఉందా అని విచారంతో ఎవ్వరికీ ఏమీ చెప్పకోలేడు. ఉండలేక కొన్ని రోజులకు చెల్లెలితో చెప్తాడు. ఆమె మెల్లిగా సరస తండ్రికి తెలియచేస్తుంది. అతను దానికి అంతగా ప్రాముఖ్యత ఇవ్వలేదు కాని తల్లికి అనుమానం వస్తుంది.

'ఏమండీ! సరసకు ఇష్టంలేని పెళ్ళి చేసేమేమోనండీ. ఒకసారి అర్జంటుగా రమ్మని పిలిపించండీ!' అని భర్తతో చెప్పింది. తల్లి ఆరోగ్యం బాగా లేదని, వెంటనే రమ్మని సరసకు ఫోను చేశాడు తండ్రి.

* * * * * * * * * * * * * *

సరస ఇండియా వచ్చి తల్లిని చూసి నిర్ఘాంతపోయింది. తల్లితండ్రులకు తనకు మధ్య తర్జనభర్జనలు అయినవి. 'నాకు ఇష్టంలేని పెళ్ళి చేశారు నాన్నా! నేనేమో రవిని ప్రేమించాను. మరి మీరు ఈ విషయం ఎల్లా

పరిష్కారం చేస్తారో ఆలోచించండి!' అని ఏడ్చింది.

ఎలాగయితేనే లాయరును సంప్రదించి డైవర్సు ఇప్పించారు. సరస తిరిగి అమెరికా వెళ్ళిపోయింది. అమెరికా వెళ్ళగానే రవిని కలుసుకుని ఒక రోజంతా అతనితో గడిపింది.

'రవీ! మనకింక లైన్ క్లియర్ అయింది.' అని సంతోషంతో పొంగి-పోయింది. 'ఇక నీవు చదువు పూర్తి చేసుకుని సియాటిల్ వచ్చేయి, ఎదురు చూస్తూంటా.' అంది సరస. ఆరోజే సియాటిల్ వెళ్ళిపోయింది.

* * * * * * * * * * * * *

రవికి కుముద ఇంట్లో అన్ని వసతులు బాగా జరుగుతున్నాయి. ఎక్కడికేనా వెళ్ళాలంటే కుముదే కారులో తీసుకుని వెళ్ళడం, భోజన సదుపాయాలు చూస్తుంది. రవి కుముద కొడుకు రెండేళ్ళ వాడిని ప్రేమగా చూసుకుంటున్నాడు. ఈ ఇద్దరి మధ్య తొమ్మిది నెలల సహవాసం స్నేహం వీడలేని ప్రేమగా మారింది. కుముద భర్త చూసి చూడనట్లు కొన్నాళ్ళు ఊరుకున్నాడు. ఇక భరించక ఓ రోజు కుముదను రవి లేకుండా నిలదీశాడు.

'కుముదా! రవితో నీ నడవడిక నాకేమి నచ్చలేదు. అతనిని వెళ్ళిపో-మంటా.' అన్నాడు.

ఆమె భర్తని చిరు నవ్వుతో అతని మాటలు ఖాతరు చెయ్యకుండా, 'ఆ! ఏదో మామయ్య కొడుకు, చిన్నవాడు చదువు పూర్తవగానే నెల రోజుల్లో వెళ్ళిపోతాడు. ఇదేమి అనకాపల్లి అనుకున్నారా అపార్థాలు తియ్యడానికి' అన్నది. భర్త తనలో తాను ఖిన్నుడై తన జాగ్రత్తలో తను ఉండాలనుకున్నాడు.

ఫ్చ్! ఏం లాభం? కుముద పనిచేసే దగ్గర స్నేహితురాలి సహాయంతో రవిని తీసుకొని ఓ రోజు ఇంట్లోంచి వెళ్ళిపోయింది. నాలుగు రోజులైనా వాళ్ళిద్దరి సంగతి భర్తకు తెలియలేదు. భర్త మానసికంగా బాధపడుతూ అందరికి 'కుముద వచ్చిందా?' అని ఫోను చేశాడు.

మధ్యలో సరస కూడా రవి కోసం ఫోను చేస్తే రవి ఇక్కడ లేడని చెప్పాడు. అతని స్నేహితులు ధైర్యం చెప్పి వారం రోజులు చూశారు. ఒక రోజు స్నేహితుడు వచ్చి చెప్పేడు.

'ఏమండీ, నేను నా కళ్ళతో చూశాను మీ భార్య కుముద, రవి వేరే ఫ్లాట్ రెంటుకి తీసుకుని అక్కడ ఉన్నారు. ఇక ఆమె తిరిగి రాదు. ఈ బేబీని మీరెలా పెంచగలరు. ఏదో ఒక నిర్ణయానికి రండి.' అన్నాడు.

'మీరుచెప్పేది నిజమేనా? కుముదను ఎంత ప్రేమగా చూశాను. ఆఖరుకి రవితో ఇన్‌ఫాట్యుయేషన్‌తో వెళ్ళి పోయింది. చంటివాడిని వదిలేసి ఎన్నాళ్ళుంటుంది?' అని కుముద భర్త కుమిలిపోయాడు.

'ఎందుకండీ? జరిగిన సంగతులు మరిచిపోండి. డైవర్సు నోటీసు పంపండి, అది ఒక్కటే మార్గం. అందులోను ఈ దేశం వచ్చిన తరువాత మన ఆడవాళ్ళకి భయం, భక్తి, సాంప్రదాయం లేకుండా పోయారు. ఏమైనా అంటే స్వేచ్ఛ అంటారు.' అన్నాడు స్నేహితుడు.

కొంత కాలం జరిగింది. స్నేహితుల సలహాలతో కుముదకు డైవర్సు, పిల్లవాడితో రవి దగ్గర చేరి పోయింది. రవికోసం సరస ఫోను చేసినప్పుడల్లా ఉన్నసంగతి చెప్పలేక రవి లేడు చాలా పనిగా వున్నాడు అని చెప్తూ వచ్చాడు.

* * * * * * * * * * * * *

సరస ఆ ఉత్తరాన్ని ఎంతో బరువైన హృదయంతో ఒక్కొక్క మాట చదివింది. ఎన్నోసార్లు చదివింది. కళ్ళంట అశ్రుధారలతో హృదయం కుమిలిపోయింది.

'సరసా! నేను అమెరికా రావడానికి నీవు చేసిన మేలు ఎన్నటికీ మరచి పోలేను. జీవితంలో మొదటిసారిగా నా ఆనందానికి హద్దులు లేవనిపించింది. ఎందుకో తెలుసా? కుముదతో నా జీవితం ముడి పడుపోయినందుకు. ఆమెను వదలి క్షణమయినా జీవించలేను. తప్పో, ఒప్పో నా జీవితం స్థిరపడి పోయింది. జరిగిన విషయాలు కలలా మరచిపో. మనిద్దరి మధ్య సంబంధం, మనం వ్రాసుకున్న ప్రేమ లేఖలు తప్ప మరేమి లేవు. నేను నీవు వ్రాసినవి ఏనాడో మంటలకు ఆహుతి చేశాను. నీవు అదే చేసి హాయిగా బ్రతకడం నేర్చుకో. ఇక నేను నీకు ఏమి కాని రవిగా స్నేహితునిగా మిగిలిపోతా.

సరస ఉత్తరం పదే పదే చదువుకొని బాధపడింది. ఈ మగవారు స్త్రీలను ఆటవస్తువులుగా చూసి అమాయక హృదయాలను నాశనం చేసి జీవితాలతో చెలగాటాలాడుతారు. వాళ్ళకి ఒక మనసు హృదయం అంటూ వుందా? తమ కామవాంఛలను తీర్చుకోడానికి ఎన్ని నాటకాలాడుతారు. నా జీవితాన్ని రవిని నమ్మి నాశనం చేసుకున్నా, అని ఉద్రేకంతో ఊగిపోయింది. ఇదేనా స్త్రీ జీవితం?


# TRAVELLERS CHOICE

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU NEW YORK CITY

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY